ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 01 | మే, 2026 | పేజీలు :06


# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు

## అధికారుల తీరుపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు రోజు రోజుకు తీవ్ర రూపం దాలుస్తున్నాయని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపాల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ లో వారు అదికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉచితంగా ప్రజలకు అందించాల్సిన తాగునీటిని ఆపార్మెంట్లు పరిశ్రమలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ బడ్జెట్ ఇంటి పన్నుల వసూళ్లకు సంబందించిన పూర్తి వివరాలను అదికారులు వెల్లడించడం లేదని మండిపడ్డారు. డంప్ యార్డు వ్యవహారంలో బారీ అక్రమాలు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తూ చెత్త తరలింపు బిల్లులు చెల్లింపులపై పారదర్శకత లేదన్నారు. ఒకే కాంట్రాక్టర్ కు 11 కాంట్రాక్టులు ఎలా కేటాయించారో ప్రజలకు సమాచారం చెప్పాలని డిమాండ్ చేశారు. చైర్ పర్సన్ కుటుంబ సభ్యుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ సిఎస్ఆర్ నిధులను స్థానిక వార్డుల అభివృద్ధికి వినియోగించాలని కోరారు. పరిశ్రమలకు దొంగబాటుగా తాగునీటని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రెస్ మీట్‌లో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు పార్టీనాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతిలో జాప్యం చేయొద్దు

## మిల్లర్ యజమానులను ఆదేశించిన కలెక్టర్ కె.హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** వరిధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని మిల్లులో ఉన్న స్థలంలో అనుగుణంగా తగినంత ధాన్యం దిగుమతి చేసుకోవాలని మిల్లర్ యజమానులకు కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లు ప్రతినిధులతో సివిల్ సప్లై అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు.ఇప్పటి వరకు జిల్లాలో 12,936 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు సివిల్ సప్లై అధికారి తనుజ తెలిపారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 419 కేంద్రాల్లో వరి ధాన్యం కొఓనుగోలు కేంద్రాలు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు.తేమ శాతం రాగనే ధాన్యాన్ని తప్పని సరి తాలు తీస్తేనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిపారు.మిల్లుల్లో ధాన్యంతో వచ్చిన లారీలను దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువ మంది హమాలీలను తీసుకోని వెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్ యజమానులకు ఆదేశించారు.అలాగే మేలిరకమైంది కాక పోతే ఆ ధాన్యాన్ని వేరొకచోటుకి దిగుమతి చేసుకోని అధికారులకు తెలిపితే ధాన్యాన్ని వెరిఫై చేస్తారని తెలిపారు.అధికారులు మిల్లర్ యజమానులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో ఉండాలని ఎక్కడ కొరత లేకుండా సరిపడినన్ని లారీలను ఉంచాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌లను ఆదేశించారు.

# ప్రజారోగ్యాన్ని బలోపేతం చేస్తున్నాం

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా డాకూరు గ్రామంలో సహార హాస్పటల్ హైదరబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య సేవలను అందించేందుకు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రజలు డాక్టర్ సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్లను వాడోద్దు అన్నారు. అందోల్‌ను హెల్త్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. క్యాన్సర్ ,డయాలసిస్, గుండె సంబంద ఎన్‌సిఓ చికిత్స లన కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుప్రతిలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. డాకూరు గ్రామానికి చెందిన ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామంలో మెడకల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వెన్ను కీళ్ల నొప్పుల కోసం డాక్టర్ సూచనలు లేకుండా విరివిగా పెయిన్ కిల్లర్ మందు ,గోళీలు, వాడటం వల్ల మూత్ర పిండలలో సమస్యలు వస్తాయని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సూచనలు మందులు ప్రిస్కెప్షన్ లేకుండా మందు గోలీలు వాడొద్దని సూచించారు. గ్రామ ప్రజలు వైద్య చికిత్సల కోసం దగ్గర్లో ఉన్న జోగిపేట ఆసుపత్రి సంగారెడ్డిలోని జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో క్యాన్సర్ నివారణ కోసం సహార ఆసుపత్రి లో గ్రామానికి చెందిన సాహసం రాష్ట్ర అధ్యక్షులు సామాజిక కార్యకర్త డా. ముప్పారం ప్రకాశం ను పరామరించడం జరిగిందన్నారు. సామాజిక కార్యకర్త ముప్పారం ప్రకాశం క్యాన్సర్ చికిత్స సహార ఆసుపత్రిలోని వైద్యులు సరైన చికిత్స ను అందించడంలో ప్రకాశం త్వరగా కోలుకున్నారన్నారు. డా. ముప్పారపు ప్రకాశం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కృతజ్ఞతలు తెలియజేసారు. క్యాన్సర్ అని తెలిసిన వెంటనే ప్రకాశానికి విలువైన క్యాన్సర్ నివారణకు అవసరమైన మందులను ఉచితంగా అందించి అండగా నిలిచారని వెల్లడించారు. సహార ఆసుపత్రి వారు డాకూరు గ్రామంలో మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల ఆరోగ్య స్థితి గతులను స్క్రీనింగ్ చేయడాన్ని మంత్రి స్వాగతించారు. ఆశ వర్కర్లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు లో పాల్గొన్న సహర హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది కి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎంహెచ్ ఓ వసంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.

# విద్యాధికారి సేవలు అభినందనీయం

## టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లా విద్యాధికారి ఆర్ల విజయ విధి నిర్వహణలో చేసిన సేవలు అభినందనీయమని టీఎన్జీఓ మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ ఉద్ఘటించారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యాశాఖ సిబ్బంది ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన పదవి విరమణ అభినందన సభలో వారు మాట్లాడారు.

2023లో ఏడిగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించి విద్యాశాఖలో క్రియాశీల అధికారిగా తన పాత్రను పోషిస్తూ విధి నిర్వహణలో సంపూర్ణ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఉత్తమ అధికారిగా బాధ్యతలు చేపట్టి అధికారులతో కార్యలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమన్వయం చేసుకుంటూ ఈ ఏటా స్థానిక వెస్లీ కళాశాలలో తన ఆధ్వర్యంలో జరిగిన విజ్ఞాన సదస్సు బ్రహ్మాండంగా నిర్వహించిన డీఈఓ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవ తరగతి పరీక్షలలో జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తాను విశేష కృషి చేశారని అన్నారు. అనంతరం టీఎన్జీఓ జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సతీష్ రావు, సత్యనారాయణ రెడ్డిలతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

అధికారులు సుదర్శన మూర్తి, రాజిరెడ్డి, లక్ష్మీకాంత్ రాజ్, నవీన్, జ్యోతి, జగదీశ్వరి, శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నేతలు పద్మారావు, రాజగోపాల్ గౌడ్, శివయ్య, సంతోష్, సామ్య నాయక్, శ్రీనివాస్, రాజు, అశోక్, తెరస అధ్యక్షురాలు కవిత, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితర ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## వైభవంగా లక్ష్మీనృసింహస్వామి

# గిరి ప్రదక్షిణ



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల కేంద్రంలో ప్రసిద్ది గాంచిన శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయం వద్ద భక్తులు గురువారం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ చైర్మెన్ జెల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా భక్తులు స్వామి వారి నామస్మరణతో అధ్యాత్మికంగా ఉత్సహంతో ముందుకు సాగుతూ ఆలయం గుట్ట చుట్టు గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు.అనంతరం స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ శిశువుల రక్షణకు 'ఊయల'

## మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్



**ప్రజాపక్షం/మెదక్ :** అనాథ శిశువుల రక్షణకు 'ఊయల' ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా, శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా 'ఊయాల' ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ అనాథ శిశువులను చెత్త కుప్పలు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో వదిలేయకుండా ఈ ఊయాలలో సురక్షితంగా వదిలలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఊయాలలో వదిలిన శిశువులను మహిళా శిశు సంక్షేమ శాఖ సంరక్షణతో పాటు భవిష్యత్తుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతారని వెల్లడించారు. అదేవిధంగా, ఊయాలలో వదిలేందుకు వీలు కాని వారు, తమ వద్ద ఉన్న శిశువులను నేరుగా శాఖ అధికారులకు లేదా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించావచ్చని సూచించారు. 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించినా, శిశువులను రక్షణలోకి తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు కౌన్సిలర్ అనీస్ ఫాతిమా, ఆర్ఎంఓ రేవతి, గైనకాలజిస్ట్ రాజేశ్వరి, సిడిపిఓ వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, మాధవి, ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ అంగన్ వాడి సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గురువన్నపేట సర్పంచ్

**ప్రజాపక్షం/కొమురవెల్లి :** ప్రజాపాలనలో భాగాంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్ర్యమాలకు ఆకర్షితులై గురువారం మండల పరిధిలోని గురువన్నపేట గ్రామానికి చెందిన సర్పంచ్ జహంగీర్ గౌడ్ జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మెరుగు కృష్ణ,గ్రాశాఖ అధ్యక్షులు చంద్రం,పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత పొట్టి జనార్ధన్ రెడ్డికి ఘన నివాళులు

**ప్రజాపక్షం/హత్నూర :** తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు పొట్టి జనార్ధన్‌రెడ్డి ఆయన చేసిన ఉద్యమం స్పూర్తి దాయకం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు పొట్టి జనార్ధన్‌రెడ్డి 10 వ వర్ధంతి సందర్భంగా దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పలువురు ఉద్యమ నేతలు ఉద్యమ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో దివంగత పొట్టి జనార్ధన్‌రెడ్డి కుమారుడు ఇంద్రశేఖర్ ఆయన మనవడు ,మనవరాలు ,బీజేపి రాష్ట్ర నాయకులు రఘు వీరారెడ్డి, ఉద్యమ నాయకులు బట్టు మారుతి రాజు నరేందర్ మల్లేశం పాల్గొన్నారు.

## కొడుపాకలో కొనుగోలు కేంద్రం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని కోడుపాకలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు గురువారం నాడు హైదరాబాదు లోని ఎంపీ నివాసంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంపీ రఘునందన్ రావు వెంటనే సానుకూలంగా స్పందిస్తూ వరి క్రాఫ్ ఎక్కువగా ఉన్నందున రైతుల ను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు సౌకర్యవంతంగా ఉండేలా డీసీఎంఎస్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ తో మాట్లాడినట్లు వెల్లడించారు. మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, నాయకులు గౌస్ పాషా, భాగేష్, జగదీష్ తదితరులు ఉన్నారు.

## పసిపాపల ప్రాణాలు కాపాడడం అందరి బాధ్యత

### మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మనుషులు ఎవరు అనాధలుగ మారకూడదని పసికందుల ప్రాణాలు కాపాడం మనందరి బాధ్యతని మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో (డోలారన) ఊయల అనే వినూతన కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న చిన్నారులను ఆదుకోవడానికి ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిశు సంక్షేమ ఉయ్యాలను వినియోగించుకోవాలని కోరారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రులు, చిన్నారులను సాకలేని పరిస్థితిలో ఉన్నవారు పసిబిడ్డలను రోడ్ల పైన, చెత్తకుప్పల్లో వదిలేసి వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయకుండా ఉండడమే ఈ డోలారణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఉయ్యాలలో ఉంచిన పిల్లల్ని ఆసుపత్రి అధికారులు, వెంటనే స్వాధీన పరుచుకొని వైద్య పరీక్షలు నిర్వహించి సంరక్షణ చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, మూఢనమ్మకాలతో లేదా ఆర్థిక ఇబ్బందులతో పసిపిల్లలను పడేయరాదని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, ఎస్సై శంకర్, డాక్టర్ సారిక, సిడి పిఓ పద్మలత తదితరులున్నారు.

## బాలల రక్షణకు చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** కౌడిపల్లి మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాలల రక్షణకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి డిఎల్పిఓ సాయిబాబా, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ బాలరాజు, ఎంపీవో రామరావు, పీహెచ్‌సీ డాక్టర్ ఫర్నాజ్, ఎస్సై అమరేందర్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసిపిసి (విసిపిసి) సమావేశాల్లో అమలు కాని అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా బాల్య వివాహాల నివారణపై గ్రామ స్థాయిలో మరింత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీ ఆసుపత్రిలో ఉయ్యాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చందర్ం కృష్ణ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ తొట్టెల ఏర్పాటు ముఖ్య ఉద్దేశం పుట్టిన శిశువులను పోషించలేని స్థితిలో ఉన్న లేక ఎలాంటి పరిస్థితులలోనైనా బహిరంగ ప్రదేశాలలో వదిలి పెట్టకుండా ఏర్పాటు చేసిన తొట్టెలు ఉంచినట్లయితే అధికారులు ఆ శిశువును సంబంధిత శాఖ కు అప్పగించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ రమేష్ గ్రామ అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు దేవేందర్ కరోబార్ ఎల్లం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి వరికోత యంత్రం దగ్ధం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** వరి కోత యంత్రానికి విద్యుత్ తీగలు తగిలి వరి కోత యంత్రం పూర్తిగా దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఆరేపల్లి లో గురువారం నాడు చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మెదక్ జిల్లా ఘణపురం మండలం స్కూల్ తండా కు చెందిన రమేష్ వరి కోత యంత్రాన్ని పాపన్నపేట మండలం ఆరేపల్లి గ్రామ శివారులో వరి కోత కోసం డీసీఎం లో వరి కోత యంత్రాన్ని తరలిస్తున్న తరుణంలో 11 కెవి అగ్రికల్చర్ లైన్ విద్యుత్ తీగలు తగలడంతో కోత యంత్రానికి మంటలు వ్యాపించాయి. అక్కడున్న రైతుల ట్రాక్టర్‌కు త్రాడు బిగించి వరి కోత యంత్రాన్ని డీసీఎం నుండి కిందికి లాగారు. దీనితో డీసీఎం అగ్నిప్రమాదం నుండి బయటపడింది. వరి కోత యంత్రం మంటలు అర్పడానికి స్థానికలు, సర్పంచ్ రజిత రాజశేఖర్ గ్రామంలో ఉన్న నీళ్ల ట్యాంకర్ తీసుకోవచ్చు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ 80 యంత్రం కాలి బూడిదయింది. వరి కోత యంత్రం దగ్ధం కావడంతో సుమారు 25 లక్షల ఆస్తి నష్టం జరిగిందన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడివో

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని దాచారం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కడవెర్గు ప్రవీణ్ స్థానిక సర్పంచ్ బైర మానస రాజేందర్‌తో కలిసి పరిశీలించారు.అనంతరం కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్య ఉపాధి హామీ కూలీలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.అనంతరం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,దీటిబాల్ నర్సు,వార్డు సభ్యులు, ఏపిఎం పాల్గొన్నారు.

## కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పటోళ్ల మల్లారెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల పదవీ కాలం పూర్తి కావడంతో ఏఐసిసి ,పిసిసి ఆదేశాల మేరకు టీపిపిసి వర్కింగ్‌ప్రసిడెంట్ జగ్గారెడ్డి టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, సారథ్యంలో నూతన అద్యక్షులను బుధవారం నియమించారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అద్యక్షులుగా మునిదేవుని పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటోళ్ల మల్లారెడ్డి, నిమమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అద్యక్ష పదవికి సహకరించిన టీపీపీసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డితో పాటు ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని అన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ప్రజాఫక్షం/ కొండాపూర్ :** కొండాపూర్ మండలం మనసాన్ పల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వారు జిల్లా వ్యవసాయ శాఖ వారి సౌజన్యంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శ్రీదేవి మాట్లాడుతూ రైతులకు వానాకాలం సాగు సన్నద్ధతపై రైతులకు సూచనలు ఇచ్చారు. సరైన వరి రకాలు ఆర్ ఆన్ ఆర్ 15048,కెఎస్ ఏం1638,బిపిటీ 5204.44 రకాలు సాగుకు అనుకూలం అని అన్నారు. ఎరువుల వినియోగం నేల సంరక్షణపై అవగాహన కల్పించారు. సేంద్రియ సమగ్ర వ్యవసాయ పద్ధతులపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంచంద్రారెడ్డి అదికారులు రైతులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనం దగ్ధం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ స్కూటర్ దగ్ధం కాగా ఎలాంటి ప్రాణ నష్టం జరగని సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం బుధవారం రాత్రి 9 గంటలకు ఎలక్ట్రికల్ స్కూటర్కు చార్జింగ్ పెట్టి ఉండగా అకస్మాత్తుగా మంటలు చెల్లరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు గ్రామంలో వివాహ సంబరాల్లో హాజరు కావడానికి కుటుంబీకులు వెల్లిన సమయంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది ఈ వాహనం ప్రతి సంవత్సరం సర్వీసింగ్ చేయించాల్సిందిగా ఉండగా పనుల భారంతో ఈ ఏడాది ఎలక్ట్రికల్ స్కూటర్ సర్వీసింగ్ చేయించలేదని బాధితులు తెలిపారు. వాహనం కంపెనీ తయారీ ఎవరో తెలియదు.

## విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరిక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పిల్లుట్ల సర్పంచ్ నగదు బహుమతి అందజేశారు. గ్రామానికి చెందిన గుల్లయ్యగారి శ్రీశైలం కూతురు హారిక 541/600 మార్కులు, మంగళపర్తి శ్రీశైలం కూతురు శ్రీవర్షినికి 541/600 మార్కులు సాధించారు.

వీరిద్దరికి రూ.2వేల చొప్పున బహుమతి అందజేసి అభినందించారు. మంచి మార్కులు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటి అద్యక్షులు రాఘవరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ పెద్దపులి ఆంజనేయులు, వార్డు సభ్యులు గొల్ల భిక్షపతి, పిల్లి మధు, తలారి హనుమంతు, యువ నాయకులు పెద్దపులి సతీష్, ఆలయ ప్రధాన కార్యదర్శి గుల్లయ్యగారి రవీందర్, సీనియర్ నాయకులు బేస్త కృష్ణయ్య, గుల్లయ్యగారి కిష్టయ్య, రామచంద్రం, కార్యదర్శి నగేష్, బుర్ర వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## గృహానికి రూ.5లక్షలు మంజూరు చేయడం విశేషం

### జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి ఒక్కో గృహానికి రూ.5లక్షలు మంజూరు చేయడం విశేషమని జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. గురువారం ఆమె మండలంలోని గూడురు గ్రామంలో కృష్ణ,లక్ష్మి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆమె ప్రారంభించారు. అంతకుముందు తాళ్లపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ లక్ష్మి గేమ్సింగ్‌లతో కలసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి నర్సయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, గ్రామకమిటి అద్యక్షులు శంకర్‌గౌడ్, ఉపసర్పంచ్ రమేశ్, మాజీ ఎంపీటీసీ కేశ్యానాయక్, మన్నె నర్సింలు, రవీందర్‌యాదవ్, అశోక్, అన్వర్, ఇయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరైన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్




**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని బురహాన్‌పల్లి, మొరిపిరాల గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల పలు వివాహ మహోత్సవ వేడుకల్లో గురువారం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, బొమ్మర కళ్యాణ్, కాంచనపల్లి వనజరాణి, సుదూల ఉమాదేవి, సుదూల నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# మే 2నుండి రైతులు మక్కలను మార్కెట్‌కు తీసుకురావొద్దు

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాల్సిన మొక్కజొన్న బస్తాలు 1.30లక్షల నిల్వ ఉన్నందున, మార్కెట్ యార్డుకు అధికంగా మక్కలు వస్తుండడంతో, స్థలం సరిపడా లేని కారణంగా, వాతావరణంలో పరిస్థితులు అనుకూలంగా లేనందున మే 2 నుండి మళ్లీ తిరిగి ప్రకటించే వరకు మార్కెట్‌యార్డు మక్కలను తీసుకురావొద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే2 తర్వాత రైతు సోదరులు మక్కలు తీసుకొచ్చి మార్కెట్ యార్డులో ఇబ్బందులకు గురికావొద్దని, రైతు సోదరులు సహకరించాలని కోరారు.

# అధ్వాన్నంగా డ్రైనేజీ కాలువల దుస్థితి



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ పట్టణంలోని నందమూరి నగర్ ఎస్‌సి కాలనీలో డ్రైయినేజీ తీవ్రంగా మారింది. 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో అప్పటి గ్రామ సర్పంచ్ చల్ల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో దుకాణ సముదాయాల వెనుక భాగంలో నిర్మించిన సైడ్ డ్రైయినేజీ కాలువలు ఇప్పటికీ పునరుద్ధరణ లేకుండా ఆలాగే ఉండిపోయాయి. కాలక్రమేణా పాడైపోవడంతో మురుగు నీరు సరిగా పారక ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతూ దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తక్షణమే స్పందించి కాలువలను పునర్నిర్మించి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆ ప్రాంత వాసులు పత్రికల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారా అనే దానిపై స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చట్ట విరుద్ధమైన దత్తతలు, బాలల అమ్మకం నేరం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాకర్ సత్య శారద




**ప్రజాపక్షం/నర్సంపేట :** చట్ట విరుద్ధమైన దత్తతలు, బాలల అమ్మకం నేరమని, దత్తతను చట్టబద్ధంగానే తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర సత్య శారద అన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్‌లో భాగంగా నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో లో దత్తత, ఫాస్టర్ కేర్ పై అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై ప్రసంగించారు. చట్ట విరుద్ధమైన దత్తతలు, బాలల అమ్మకం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని, ఇలాంటి ఘటనలు ఎవరి దృష్టికి వచ్చినావెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం దృష్టికి తీసుకు రావాలని కోరారు. దత్తతను చట్ట బద్ధమైన మార్గంలోనే స్వీకరించాలని కోరారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్‌ఓ విజయలక్ష్మి, డిఎంహెచ్‌ఓసాంబాశివరావు, డిడబ్ల్యూఓ రాజమణి, ఆర్డీవో ఉమారాణి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిసిపిఓ ఉమా, హెచ్‌టియూ ఇన్స్పెక్టర్ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# గవిచర్ల ఊర చెరువులో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/సంగెం :** మండలంలోని గవిచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ ఊర చెరువులో పూడిక (రాగడి) తీసే పనులను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భాషపాక సదయ్య ముఖ్య అతిథిగా హాజరై పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల్లో పూడిక తీత పనుల వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, తద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెంది రైతులకు, వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామంలోని కూలీలంతా ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు అచ్చ వర్ష, గూడ రమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అచ్చ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శీలం లింగమూర్తి పాల్గొన్నారు. వారితో పాటు బాషిపాక అశోక్, ఎల్లుండ భాస్కర్, సోషల్ మీడియా ప్రతినిధి మహబూబ్ పాషా, యార రఘు, పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ బూస అశోక్, నాంచారిమడూరు గ్రామ సర్పంచ్ బంగారు రమేశ్‌లు అన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నాంచారిమడూరు గ్రామంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనార్థాలపై ఎక్సైజ్ సీఐ, సర్పంచ్‌లు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్యత్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అబాసుపాలు అవుతారని అన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ శంకర్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, వెంకటస్వామి, స్థానికులు పాల్గొన్నారు.

# ఐటిడిఎకు నూతన పిఒగా లెనిల్ వత్సల్ టోప్పో

## ఆదివాసీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులకు విజ్ఞప్తి



**ప్రజాపక్షం/గూడూరు:** ములుగు జిల్లా ఏటూర్‌నాగారం ఐటిడిఏ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి (పిఓ) మెజిస్ట్రేట్ లెనిల్ వత్సల్ టోప్పో ని ఆదివాసి నాయకలు ఘనంగా సన్మానించారు.ఈసందర్బంగా తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబోయిన లక్ష్మణరావు జిల్లా కార్యదర్శి శోభన్‌బాబు మహబూబాబాద్ జిల్లా జేఏసి కన్వీనర్ కొట్టెం ముఖర్జీ ఏటూర్‌నాగారం మండల బాధ్యులు పాపారావు పాల్గోన్ని నూతన పీఓకి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. నాయకలు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేయాలని కోరారు. ముఖ్యంగా ఆదివాసీలకు సంబంధించిన చట్టాల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో వారి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసి ఆదివాసీ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించాలని పిఓని అభ్యర్థించారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆశాబావం వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీల్లో సిఎం చిత్ర పటం ఏదీ

## అధికారుల్లో నిర్లక్ష్యమా .....?

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** గ్రామపంచాయతీలు ,ప్రభుత్వ కార్యాలయాలలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటం పెట్టకపోవడం పట్ల అధికారులు నిర్లక్ష్యత ప్రదర్శిస్తున్నారని అధికార పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారు . వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయల్లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటం కనిపించకపోవడంతో మండలంలో చర్చ నీయాంశంమైంది . ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే ప్రధాన కేంద్రాలైన గ్రామ పంచాయతీల్లో చిత్రపటం లేకపోవడం పరిపాలనా నిర్లక్ష్యానికి నిదర్శనమని అధికార పార్టీ నాయకులు వాపోతున్నారు . గ్రామకార్యదర్శులు కార్యాలయాల నిర్వహణలో భాగంగా ప్రభుత్వ ప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబించేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ సిఎం చిత్రపటం లోపం ప్రజల్లో తప్పు సంకేతాలు పంపుతోందని అధికార పార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పథకాల పోస్టర్లు మాత్రమే కనిపిస్తుండగా ,సిఎం చిత్ర పటం లేకపోవడం అధికార పార్టీ వర్గాల్లో అసంతృప్తిని పెంచుతున్నదని అరోపణలు వస్తున్నాయి. నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీలలో సిఎం చిత్రపటం లోపాన్ని తక్షణమే సరిచేసి ప్రభుత్వ ప్రతిష్టకు అనుగుణంగా కార్యాలయాలను తీర్చిదిద్దాలని అధికార పార్టీ వర్గాలు కోరుతున్నారు .

# భద్రకాళీ ఆలయంలో చక్రతీర్థోత్సవం



**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత పన్నెండు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం చక్రతీర్థోత్సవం(చక్రస్నానం), ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం పుష్పయాగంతో సుసంపన్నమయ్యాయి. అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చనారాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది. ఉదయం దేవాలయంలో అమ్మవారి ఊరేగింపు నిమిత్తం తన సొంత ద్రవ్యం కోటి రూపాయల వ్యయంతో వరంగల్ పశ్చిమ ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్ రెడ్డి అడ్వాన్సుగా 45 లక్షల రూపాయల చెల్లించి ముప్పయి అడుగుల రథం తయారీకి మహారాష్ట్ర, నాగపూర్ నుండి తెప్పించిన మేలురకం కలపతో శిల్పి గిర్మాజి ప్రవీణ్ చారి ఆధ్వర్యంలో రథం తయారీకి దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూజలు నిర్వహించి పని ప్రారంభించారు. ఆలయ సహాయ కమిషనర్, ఈవో రామల సునీత మాట్లాడుతూ శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార, కులసంఘాలు ముఖ్యంగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

# స్త్రీనిధిలో ఉద్యోగాలపై అవగాహన

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో స్త్రీనిధి బ్యాంక్‌లో వచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టారు. మండల వెలుగు ఏపిఎం రాపాక కిరణ్ ఈ సమాచారాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్ళేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, వివో అధ్యక్షులకు సమాచారం అందజేసి అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ అవకావాన్ని చేరవేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ సమాచారం సకాలంలో అందకపోవడం వలన చాలా మంది అవకాశాలు కోల్పోతున్న నేపథ్యంలో ఈ చర్య ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఏపిఎం కిరణ్ మాట్లాడుతూ స్త్రీనిధి వంటి సంస్థలు గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతతో పాటు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నోటిఫికేషన్ వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ చర్యతో నెక్కొండ మండలంలో నిరుద్యోగులకు కొత్త ఆశలు చిగురిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



ప్రజాపక్షం/పాలకుర్తి: మహిళల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్ను గ్రామ సర్పంచ్ గాదరి కుమారస్వామి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు గిరగాని కుమారస్వామితో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు వీవో కార్యాలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె అశోక్ రెడ్డి, రాజశేఖర్, జయ, రమేష్, అనుముల రమేష్, భాస్కర్, సోమన్న, సత్తిరెడ్డి, రవి, అశోక్, మల్లేష్, రాజు, అ నిల్, తదితరులు పాల్గొన్నారు.

# మక్కలు వెంటనే కొనుగోలు చేయాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలో ఉన్న మక్కలను కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో గురువారం తహశిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి సాంబయ్య మాట్లాడుతూ గత నెల రోజులుగా రైతులు మార్కెట్‌లో మక్కలు పోసి ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే మక్కలు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జీ డి మయ్య, శ్రీనివాస్, కళింగరాజు, నాగరాజు, సోమయ్య, సమ్మయ్య, రమేష్, నాగరాజు, ల క్ష్మ య్య, జోగయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోవధను నిషేధించాలని తహసీల్దార్‌కు వినతి

ప్రజాపక్షం/మమాదేవపూర్:దేశవ్యాప్తంగా గోవధను నిషేదించాలి,గోమాతను రాజ్యమాతగా గుర్తించాలని కోరుతూ గో సంరక్షణ సమితి నాయకులు గురువారం మహాదేవపూర్,పలిమెల తహసీల్దార్‌లకు వినతి పత్రాన్ని అందించారు.దేశవ్యాప్తతంగా గొవధను నిషేదించాలని వారు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాతను రాజ్యమాతగా జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమండ్ చేసారు.గొ సేవకోసం ప్రత్యేక చట్టం తేవాలని,ఆవుల అక్రమ రవాణా,గో హత్య చేసే వారిపై కఠిన శిక్షలు ఉండాలని పేర్కొన్నారు.ఆవుల రక్షణ కోసం ప్రతి మండలంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమి కెటాయిస్తూ గ్రాసం,నీరు,నీడ వసతి క ల్పించాలని కోరినట్ల తెలిపారు. రాష్ట్రపతి,ప్రధాన మంత్రి, తెలంగాణ గవర్నర్,ముఖ్యమంత్రిలను కోరుతున్నామని వినతి పత్రంలో వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గో రక్షణ సమితి ఉమ్మడి మండల అధ్యక్షుడు సూరం మహేష్,గోరక్షక్ ప్రచారకుడు బ్రహ్మశ్రీ అందె భాస్కర చారి,రత్న రవికుమార్,గొడిసెల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలి

## ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్



ప్రజాపక్షం/మహాదేవపూర్ : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ అన్నారం ప్రాజెక్టుల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్ అన్నారు.గురువారం మేడిగడ్డ,అన్నారం బారేజీలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేడిగడ్డ లో సాగుతున్న బోర్ హోల్స్ పనుల పురోగతిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు.మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు.సిబ్బంది కోసం గతంలో సిఆర్పిఎఫ్ పోలీసులను ఉపయోగించి షెడ్లను పరిశీలించి సిబ్బంది ఉండేందుకు విద్యుత్ ,నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.అనంతరం అన్నారంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద అదనపు సిబ్బంది వసతి కొరకు గదులను పరిశీలించారు.అన్నారం ప్రాజెక్ట్ అప్‌స్ట్రీమ్ ను పరిశీలించి బోర్‌హోల్స్ పనులను ప్రారంభించాలని ఆదేశించారు.ప్రాజెక్టులో సాంకేతిక పరిశీలన పనులను శుక్రవారం నుంచి ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక పరీక్షలను దశల వారిగా చేపట్టాలని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా పరిశీలన పనుల్లో సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.డ్రిల్లింగ్ పనులు చేపట్టేటప్పుడు గట్టి శిలా పొర వచ్చేంతవరకు కొనసాగించాలని సూచించారు.ప్రాజెక్టులో వివిధ దశల్లో సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తూ పనులు నాణ్యతను నిర్ధారించాల్సి అవసరం ఉందన్నారు.విద్యుత్ సరఫరాను నిరంతరం అందుబాటులో ఉంచాలని,ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు పనులను సమగ్రంగా పర్యవేక్షించాలని తెలిపారు.ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సి రమేష్‌కుమార్,సీఈ శ్రీనివాస్ గుప్తా,ఈఈలు తిరుపతి రావు,యాదగిరి,డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు హేమచల క్షేత్రంలో సుదర్శన హోమం



ప్రజాపక్షం/మంగపేట : మండలం మల్లూరు లో వెలసిన శ్రీ హేమాచల శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచులక్ష్మి , ఆది లక్ష్మి అమ్మవార్ల దేవస్థానం 27 నుండి మే 6 వరకు జరుగు బ్రహ్మోత్సవాల్లో బాగంగా నాలుగవ రోజు గురువారం ఉదయం 8 గంటలకు రమా సత్యనారాయణ స్వామి స్నపనం చతుస్థానార్చన సుదర్శన హోమం నిర్వహించిన భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు అమరవాది మూరళీకృష్ణమా చార్యుల బృందం సాయంత్రం 6 గంటలకు ఎదుర్కోలు కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం వీరస్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు కురవి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ ములుగు ఆర్డిఓ వెంకటేష్, తహసీల్దార్ తోట రవీందర్, ఎస్ఐ టివిఆర్ సూరి, శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతువేదికలో పకృతి వ్యవసాయం మీద సదస్సు



ప్రజాపక్షం/మంగపేట : మండలంలో మంగపేట రైతువేదికలో ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు అవగాహన సదస్సు వ్యవసాయ అధికారి చేరాలు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో 15 సంవత్సరాల క్రితం నుండి ప్రకృతి వ్యవసాయ ద్వారా వివిధ పంటలు పండిస్తూ అనుభవం గడించిన పులి సంపత్ రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మినీ కూరగాయల సీడ్స్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఆత్మ చైర్మన్ అరుణ, మండల అత్మ కమిటీ సభ్యులు ఉద్యానవన శాఖ అధికారి లావణ్య, ఏఈఓ ఆక మహేష్, గాయత్రి రైతులు పాల్గొన్నారు.

# డిజిటల్ జనగణనకు ములుగు జిల్లా సిద్ధం

## కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు



ప్రజాపక్షం/ములుగు:జిల్లాలో జన గణనను డిజిటల్ రూపంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జనగణనపై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు. జనగణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్‌లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 807 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 545 మంది ఎన్యూమరేటర్లు, 97 మంది సూపర్‌వైజర్లను(రిజర్వ్‌తో సహా) నియమించాలని తెలిపారు. స్వీయ నమోదు కోసం పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తర్వాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ జనగణన పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ప్రజాపక్షం/జఫర్‌గడ్: జాఫర్‌గడ్ మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్‌ని మాజీ ఉపముఖ్యమంత్రి డా. రాజయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి 516 రైతులు ధాన్యం తీసుకురాగా ఇప్పటి వరకు ఐదు లోడ్‌ల మక్కలు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ఇప్పటి వరకు ఇంకా వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించలేదని, రైతులకు ఇప్పటి వరకు టోకెన్స్, బార్దానీ ఇవ్వలేదని, ఒక వైపు హమాలీ కొరత, మరోవైపు వాహనాల కొరత, ప్రైవేట్ ధళారులను ప్రోత్సహిస్తూ ఐకేపీ ద్వారా వచ్చిన బస్తాలను దిగుమతి చేసుకోకుండా అడ్డుకుంటూ మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు గన్ని బ్యాగ్స్ అందించడంలో విపలమైందని, ధాన్యం కొనుగోలు చేయడంలో విపలమైందన్నారు. తక్షణమే రైతుల వరి ధాన్యాన్ని, మక్కలను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఎప్పటికపుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మా పోరాటం ఉంటుందని రాజయ్య తెలిపారు.

# కుంటుపడుతున్న గ్రామ పాలన

ప్రజాపక్షం/తరిగొప్పుల: గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అంటారు... కానీ ప్రస్తుతం గ్రామంలో, మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయితి తరిగొప్పులలో గ్రామ కార్యదర్శి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పనిచేసినటువంటి కార్యదర్శి వేరే గ్రామానికి బదిలీ కాగా గత 15 రోజుల నుండి గ్రామ కార్యదర్శిని నియమించకపోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. గ్రామంలో పర్యవేక్షణ కరువై పాలన పడకేసింది. గ్రామ కార్యదర్శి లేక ప్రజా సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే విధంగా పనిచేసే పంచాయితి కార్యదర్శి లేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామంలో అబివృద్ధి పనుల నిర్వహణ, ధృవీకరణ పత్రాలు జారీ ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామ కార్యదర్శిని వెంటనే నియమించాలని కోరుతున్నారు.

# నూతన గృహపవేశ వేడుకలకు హాజరైన ఝాన్సిరెడ్డి



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని అయ్యంగారిపెల్లి గ్రామంలో ముస్కు యాదమ్మ యాకన్నల నూతన గృహ ప్రవేశ వేడుకలో గ్రామ సర్పంచ్ ముస్కు సుధాకర్‌తో కలిసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి వేడుకలకు హాజరయ్యారు. రాఘవాపురం గ్రామంలో నూతన గృహ ప్రవేశ వేడుకలకు అపేవిధంగా మండలంలోని నర్సింగాపురం తండా గ్రామంలో నిర్వహించిన నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిస్టాపన మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు వస్త్రాలు అందించి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, సర్పంచ్‌లు కారుపోతుల శ్రీనివాస్, యాక లక్ష్మి , నాయకులు కుమార్,రాజు, కరుణాకర్, శ్రీనివాస్, వేణు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డును సందర్శించిన తహసిల్దార్

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డులో ఉన్న మొక్కలు, వరి ధాన్యాన్ని తహశిల్దార్ సరస్వతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు ఇబ్బందులు కలుగకుండా మక్కలను వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఆమె వెంట ఆర్ఐ నర్సింహా నాయక్, రైతులున్నారు.

## సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా విద్యావతి

**ప్రజాపక్షం/ములుగుః** వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కుమారి పెరుమాండ్ల విద్యావతిని బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంకు, రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపింది.

## ములుగు నూతన కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్‌పి



**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ బోర్ఖడే ఐఏఎస్‌ని జిల్లా ఎస్‌పి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ భేటిలో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందిండచమే లక్ష్యంగా కలిసి పనిచేయాలని ఇరువురు అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్‌పి రవీందర్, ములుగు సిఐ సురేష్, ఇన్స్‌స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

## కారు ఢీకొట్టిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**ప్రజాపక్షం /ధర్మసాగర్/వేలేరు :** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ లోని జీవధార చర్చ్ సమీపంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం సైకిల్ మీద వెల్తున్న గబ్బెట కొమురయ్యను కారు ఢీ కొనడంతో తీవ్రంగా గాయాలు కాగా బాధితుని బంధువులు,అతని కుమార్తె అకినెపల్లి జ్యోతిరాణి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం కుతరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు .కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గబ్బెట కొమురయ్య శుక్రవారం పని నిమిత్తం తన స్వగ్రామం కరుణాపురం నుండి కాజీపేట వైపు సైకిల్‌పై వెల్తుండగా వెనుక నుండి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌లో తరలించగా గురవారం ఉదయం మృతి చెండాని తెలిపారు .మృతునికి భార్య గబ్బెట సాబేరా,కుమార్తె అకినెపల్లి జ్యోతిరాణి,అల్లుడు అకినెపెల్లి సుమన్‌రాజ్,మనుమడు,మనుమరాలు ఉన్నారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు కొమురయ్య మృతికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన




**ప్రజాపక్షం/ములుగు :** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బ్యాల వివాహాలు, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ చంద్ర శేఖర్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ, ఎస్ఐ. డిసిపిఓలు మాట్లాడుతూ టీనేజ్ గర్భ ధారణ, ఎలోప్మెంట్, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికత్వం, విద్య ప్రాముఖ్యత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువతలో చెడు అలవాట్ల నివారణపై చైతన్యం కల్పించారు. సిడిపిఓ, ఎస్ఐ, డిసిపిఓ ముఖ్య అతిధులుగా హాజరై పిల్లల హక్కులు, రక్షణ చట్టాలు, ఆరోగ్య సమస్యలు, డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై వివరించారు. ఉప సర్పంచ్ గ్రామంలో సామాజిక సమస్యల నిర్మూలనకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181, సైబర్ క్రైమ్స్ 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కూడా ప్రజల్లో చైతన్యం పెంపొందించారు. గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ఎస్‌సిలో కొనసాగుతున్న డిస్నీల్యాండ్ విద్యార్థుల జైత్రయాత్ర

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పదవ తరగతి ఫలితాల్లో దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని డిస్నీ ల్యాండ్ పాఠశాల ఆవిర్భావం నుండి 100% పాస్ అవుతూ స్కూల్ యొక్క ప్రతిభను కనబరుస్తూ జైత్ర యాత్ర కొన సాగుతూ ఉన్నది.. 2026 సంవత్సరంలో విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండలంలో మొదటి పది ఫలితాలలో ముందంజలో ఉన్నది.. వారిలో జి హన్సిక రెడ్డి 576, ఎండి మహబూబ్ పాషా 569, సుంకరి ప్రనోజ్ 567, బి వరుణ్ తేజ 566, ఎం. యశ్వంత్ 563, ఎం అఖిల్ 563, బి. సుప్రాంత్ 561, కె సాయి సాత్విక్ 560 మార్కులతో పాటు 550 మార్కులకు పైగా 19 మంది విద్యార్థులు, అలాగే 500 మార్కులకు పైగా 90 మంది విద్యార్థులు, 140 మంది విద్యార్థులకు గాను 140 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని, ఇకముందు కూడా చక్కని ఫలితాలు వచ్చే విధంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులకు తక్కువ ఫీజులతో, ఉన్నత విద్యను అందిస్తామని, చక్కని భోజనం వసతి కల్పించి, ఫిజికల్ విద్యను కూడా విద్యార్థులకు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతామని పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం, కరస్పాండెంట్ బాలుగు శోభారాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ బాను, దయ్యాల దినేష్ చందర్‌లు హర్షం వ్యక్తం చేశారు

## పదవీ విరమణ పొందిన ఎఎస్ఐ నరోత్తం రెడ్డికి వీడ్కోలు



**ప్రజాపక్షం/ములుగు ః** పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తమ 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొని శుక్రవారం పదవీ విరమణ చేసిన పస్రా పోలీస్‌స్టేషన్‌లో నిధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నరోత్తంరెడ్డికి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్‌పి కేకాన్ సుధీర్ రామ్నాథ్, ఐపిఎస్ శాలువా కప్పి, జ్ఞాపికను బహుకరిచి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి కేకాన్ సుధీర్ రామ్నాథ్ ఐపిఎస్ మాట్లాడుతూ పస్రా పోలీస్‌స్టేషన్‌ల విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నరోత్తం రెడ్డి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సుధీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకొని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీ విరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు. ప్రతి ఉద్యోగికి జీవితంలో రిటైర్‌మెంట్ అనేది ఒక ముఖ్య ఘట్టమని, అది వారి జీవితంలో ఒక మైలురాయిగా నిలిచి పోతుందని అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్య పిల్లలకు దూరంగా ఉండి విదులు నిర్వహించారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్‌పి రవీందర్, ఎస్‌బి ఇన్స్‌స్పెక్టర్ శంకర్, ఆర్ఐ వెంకటనారాయణ, పస్రా ఎస్‌హెచ్ఓ తాజుద్దీన్, పదవి విరమణ పొందిన నరోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** మే1న నిర్వహించ తలపెట్టిన మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకల పోస్టర్‌ను సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ అమెరికా దేశంలో చికాగో నగరంలో 1986లో 12గంటల పని తగ్గించి ఎనిమిది గంటల పని అమలు కోసం కార్మికులు చేసిన పోరాటమే మేడే అన్నారు. ఈ పోరాటంలో అనేక మంది కార్మికులు పోలీసుల కాల్పుల్లో మరణించినప్పటికీ పోరాటం సాగించడంతో నాటి అమెరికా ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ఈ ఘటన తరువాత ప్రపంచంలోని అనేక కార్మికుల జీవితాల్లో మార్పులు జరిగాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు శ్రీను, సీతారాములు, నరేశ్, గోపాల్, సురేశ్, మొగిలి, శ్రీనివాస్, భూక్య బాలాజీ, పాపిరెడ్డి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొద్దుగోండలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బొద్దుగొండ గ్రామంలో బస్టాండ్ సెంటర్ వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బండి కృష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ బండి కృష్ణ చిట్టె వెంకన్న మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు గ్రామ ప్రజలు తాగునీటి కి ఇబ్బంది పడకుండా చలి వేంద్రం ఏర్పాటు చేయడంతో ఎంతో అవసరమని తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ స్థాయిలో మరింతగా చేపట్టాలని వారు సూచించారు.గ్రామం అభివృద్ధి కోసం మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌తో కలిసి బొద్దుగొండ గ్రామానికి రెండోవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు మరిన్ని తెచ్చి అభివద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది,ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అపర్ణ గ్రామ కార్యదర్శి సృజన వార్డు సభ్యులు మహేష్ వెంకన్న ఉపేంద్ర తదితరులు పాల్గోన్నారు

## సాయిబాబా మందిరంలో సేవా కార్యక్రమాలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సాయిబాబా మందిరంలో భక్తులకు ఆధ్యాత్మిక సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిరంతరం నిర్వహిస్తున్నట్లు మరోసారి రుజువైంది. గురువారం, శరత్ మ్యాక్స్ విజన్ ఐ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మందిర ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 117 మంది భక్తులను నేత్ర నిపుణులు పరీక్షించి, తగు వైద్య సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ ప్రారంభించి మాట్లాడుతూ, “సర్వేంద్రియానాం నయనం ప్రధానం” అనే సూక్తిని ఉటంకిస్తూ, కంటి ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ నేత్రాలను సంరక్షించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలా క్రమం తప్పకుండా రెండు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాకం సదానందం, ఆసుపత్రి సిబ్బంది సునీత, మోహన్, సాయి, స్వప్న, అశోక్ లతో పాటు మందిర సిబ్బంది రాజు ,సాయి కృష్ణతదితరులు పాల్గొన్నారు.మందిరం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాలు భక్తుల్లో మంచి స్పందనను పొందుతున్నాయి

## బిఎస్ఎఫ్‌లో ఇన్స్పెక్టర్‌గా పదవీ విరమణ వేడుకలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో అప్పటి సివిక్స్ అధ్యాపకుడు నరసయ్యదేశ భద్రతకు జవాన్లు చేస్తునటువంటి త్యాగాలను క్లాసులో చెప్పడంతో స్ఫూర్తిగా తీసుకున్న నిడుములు వెంకటేశ్వరరావు డిగ్రీ చదువుతూ బిఎస్ఎఫ్ రిక్రూట్మెంట్ లోకి వెళ్ళి దేశ సేవకు 40ఏళ్ల పాటు దేశ సరిహద్దుల్లో ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చుకుంటూ దేశ రక్షణలో దీర్ఘకాలం పని చేసిన వెంకటేశ్వరరావు సేవలు చాలా గొప్పవని పసర ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు మండలం లోని కోటగడ్డ గ్రామంలో గొల్యాల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన పదవి విరమణకార్యక్రమంలో తాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోని క్రమశిక్షణదేశభక్తి పట్ల అంకిత భావం పెంపొందించుకోవాలని సూచించారు సరిహద్దుల్లో జవాన్లు ప్రాణాలకు తెగించి దేశ రక్షణకు సేవలందిస్తుండదం వల్లనే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని అన్నారు దేశానికి సేవచేపే భాగ్యం కొంతమంది కి మాత్రమే కలుగుతుంది కోటగడ్డ గ్రామం నుంచి ఆమహభాగ్యం వెంకటేశ్వరరావు దక్కిందన్నారు వెంకటేశ్వరరావు శేష జివితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అలాగే జన్మనిచ్చినటువంటి ఊరు కోసం తన వంతు సహకారాన్ని అందించి ప్రజలతో మమేకం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పసర ట్రైని ఎస్ఐ ఆంజనేయులు ఆ గ్రామ సర్పంచ్ లిల్లీ ఉపసర్పంచ్ నిడుమోలు శ్రీనివాస్ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి మాజీ ఉప సర్పంచి పద్మ వార్డు సభ్యులు గ్రామ సభ్యులు సేహితులు ఘనంగా సన్మానించారు.

## పేద ప్రజలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు గ్రామంలో లబ్ధిదారుడు మంతుర్తి ఓదెలు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం వేడుకకు హనుమకొండ డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఓదెలు కుటుంబ సభ్యులతో రిబ్బన్ కట్ చేపించి ఇంటిని ప్రారంభించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని, కానీ నేటి ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి పేదలకు శాశ్వత నివాసాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణంలో దశలవారీగా నిధులు విడుదల చేస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఇసిఐఇ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ పదవీ విరమణ

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్ ) లోని స్టాఫ్ క్లబ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈసీఐఈ) ప్రొఫెసర్ డాక్టర్ కె శివాని పదవీ విరమణ మహోత్సవ వేడుకలను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ వివిధ హోదాల్లో 30 సంవత్సరాలు ప్రముఖ ప్రొఫెసర్, డాక్టర్ కె శివాని సేవలందించారని తెలిపారు. ప్రొఫెసర్ కె శివాని డీన్ అకడమిక్ అఫైర్స్, హెడ్ ఈసీఐ డిపార్ట్‌మెంట్, ఇతర కళాశాలప్రిన్సిపాల్ గా, ప్రొఫెసర్ ఐ/సి హెచ్‌ఎంపీ వంటి వివిధ హోదాల్లో సేవలందించారని అన్నారు. ఆమె ఏ పాత్ర పోషించినా, దానిని ఆమె గొప్ప నిబద్ధత, అంకితభావంతో చేశారని, ఆమె సమయపాలన పాటించే, నిబద్ధత కలిగిన, అద్భుతమైన విశిష్టమైన కెరీర్, మంచి అధ్యాపకురాలు, నిర్వాహకురాలు, క్రమశిక్షణ, గౌరవాన్ని కాపాడుకునే వ్యక్తి అని అన్నారు. ఆమె నైతికంగా బలంగా, సాంకేతికంగా ఉన్నతంగా ఉందని, సంతోషకరమైన పదవీ విరమణ జీవితంతో డాక్టర్ కె శివాని ఉండాలని అధ్యక్ష వ్యాఖ్యలతో ముగించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్యసభ ఎం.పి., కిట్స్ వరంగల్ ఛైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీ కాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, అండ్ హుస్నాబాద్ మాజీ యంయల్ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా డాక్టర్ కె శివాని సంస్థకు చేసిన అంకితభావ సేవలను అభినందించారు. డాక్టర్ కె శివాని కి సంతోషకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని యాజమాన్య సభ్యులు ఆశీర్వదించారు.కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ యస్.అపకులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్, కె శివాని కి సంతోషకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని ఆకాంక్షించారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నిరుపేదలకు వైద్య సహాయం అందించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. నేడు హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధికి చెందిన నమాసాని నాగరాజు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, ఆయన సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి రూ. 1,73,950 (ఒక లక్ష డెబ్బై మూడు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు) మంజూరు చేయగా, ఆ చెక్కును ఎమ్మెల్యే నాగరాజు నాగరాజు లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ద్వారా తగిన ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పేదల ప్రాణాలు సీఎం సహాయ నిధి ద్వారా నిలబడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభారాణి–అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, బిజిలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుండి విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభం

### విద్యుత్ ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకురావడమే లక్ష్యం

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడి



**ప్రజాపక్షం/హనుమకొండ :** వినియోగదారులకు విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే 1వ తేదీ నుండి 7 వరకు వారం రోజుల పాటు ఎన్పీడీసీఎల్ పరిధిలోని 18 సర్కిళ్లలో విద్యుత్ భద్రత వారోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు . గురువారం కరీంనగర్ సర్కిల్ హుజురాబాద్ డివిజన్ లోని సింగాపూర్ సబ్ స్టేషన్ లో ఓ అండ్ యం సిబ్బంది సమక్షంలో విద్యుత్ భద్రతపై రూపొందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ముందుగా ఓ అండ్ యం సిబ్బంది తో మాట్లాడుతూ విద్యుత్ భద్రత పరికరాలు ధరించి పనులు చేస్తున్నారా అడిగి తెలుసుకున్నారు . వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి లైన్ల నిర్వహణా విధిగా చేపట్టాలని కోరారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 18 సర్కిళ్లకు నియమించిన నోడల్ అధికారులు విస్తృతంగా వినియోగదారులకు, రైతులకు విద్యుత్ భద్రతపై అ వగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి, సమావేశాలు నిర్వహించి విద్యుత్ భద్రత పై పూర్తి స్థాయి అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు . విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం, అజాగ్రత్త , ఆలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, స్వీయ నియంత్రణ ముఖ్యమని అన్నారు . విద్యుత్ ప్రమాదాలకు గల ప్రధాన కారణాలను వివరించారు. నిర్లక్ష్యంగా విద్యుత్ పరికరాల వినియోగం,పాడైన నాసిరకం, అతుకుల వైర్ల వినియోగం, ఎర్తింగ్ లేకపోవడం, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. విద్యుత్ వినియోగదారులకు కీలక సూచనలు చేశారు. తెగి పడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, తడి చేతులతో స్విచ్‌లు, పరికరాలు ఆపరేట్ చేయరాదని, గృహాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండాలని,మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్‌బోర్డులు సకాలంలో తనిఖీ చేయించుకోవాలని, చిన్నపిల్లలను విద్యుత్ పరికరాల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు.

**రైతులకు ప్రత్యేక జాగ్రత్తలు:**

రైతులు మోటార్లు, పంప్‌సెట్లు వాడేటప్పుడు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మోటార్ స్టార్టర్ల వద్ద ఇన్సులేషన్ సరిగా ఉండాలని,
తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ చేయరాదని, విద్యుత్ లైన్లకు సమీపంలో నీటి పైపులు, లోహ పరికరాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయడం వాల్ పోస్టర్లు , కరపత్రాల పంపిణీ చేయాలన్నారు.

**విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు:**

విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రమాదకర లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, పాత వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపడుతున్నారన్నారు. వినియోగదారులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు."విద్యుత్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రజలు జాగ్రత్తలు పాటించి, ఎలాంటి ప్రమాద సూచనలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి" అని తెలిపారు. 24/7 పనిచేసే 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు .

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే

### కార్మిక కర్షక హక్కుల సాధనకు ఉద్యమించండి

### సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ప్రపంచవ్యాప్తంగా మేడే ఉత్సవాలను గల్లీ నుండి రాజధాని కేంద్రాల వరకు ప్రతి దేశంలో కార్మికుల్లో కష్టజీవులు ఎగరేసే ఎర్రని జెండా మేడే జెండా అని సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో షేక్ బాబు అధ్యక్షతన మేడే జెండా ఆవిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా మోతే లింగారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మిక హక్కుల్ని హరించి వేయడం జరుగుతుందని ధ్వజమెత్తారు. దేశ సంపదకు సృష్టికర్తలైన కార్మిక కర్షక వర్గానికి శ్రమ ఫలితం దక్కడం లేదని, పెట్టుబడిదారీ వర్గం లాభం పేరుతో శ్రమ శక్తిని దోచుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. 99 శాతం గా ఉన్న కష్టజీవులైన శ్రామిక వర్గం ఐక్య ఉద్యమాలు నిర్మించి ఒక్క శాతం ఉన్న పెట్టుబడిదారు వర్గాన్ని కూలదోసే రోజు వస్తుందని, అందుకు శ్రమ జీవులు సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రతిఘటన ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి,కమిటీ సభ్యులు నేదునూరి సాంబయ్య బిఎస్ఎన్ఎల్, నాంపల్లి లక్ష్మయ్య,లింగాల రాజు, లక్ష్మీ నారాయణ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

### చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు, ఉద్యోగుల కోసం వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ( డిఆర్డిఏ ), తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా కలెక్టరేట్ లో ప్రజలు, ఉద్యోగుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చలివేంద్రంలో చల్లని నీటితో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డివో మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఆర్డీవో లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస స్వామి, టీజీవో నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

### వరంగల్ అదనపు డిసిపి రవి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించాలని అదనపు డీసీపీ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్లు, రాజయ్య, జైపాల్, ఆర్.ఎస్.ఐ యాదయ్య, ఏ. ఎస్. ఐలు దాసరయ్య,బుచ్చయ్య, గోపాల్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ నరహరి వున్నారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని అదనపు డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర,ఆర్ఐలు స్పర్జన్ రాజ్,సతీష్,శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శ్రావణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

### వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

**ప్రజాపక్షం/కాజీపేట :** హంటర్ రోడ్ క్యాంప్ కార్యక్రమం నందు వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రేటర్ వరంగల్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా కార్యకర్తలు కృషి చేయాలని, భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు, గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.